Downloaded from www.tsupdate.in

# STATE COUNCIL OF EDUCATIONAL RESEARCH AND TRAINING

TELANGANA, HYDERABAD.

ACADEMIC YEAR 2020-21

తరగతి: 5 | మాధ్యమం: **తెలుగు** | విషయం: **గణితం**

పాఠ్యాంశం సంఖ్య: 4 | పాఠ్యాంశం: **పొడవులో చిన్నవి - పొడవులో పెద్దవి** | కృత్యపత్రం సంఖ్య

---

## I. సాధించాల్సిన సామర్థ్యాలు - అభ్యసన ఫలితాలు :

- కిలోమీటర్ల భావనను అవగాహన చేసుకుంటారు.
- కిలోమీటర్లను మీటర్లలోకి మరియు మీటర్లను కిలోమీటర్ల ప్రమాణాలలోకి పరస్పర మార్పిడి చేయగలుగుతారు.
- నిత్యజీవితంలో పొడవులను/దూరాలను లెక్కించగలుగుతారు.

## II. భావనల అవగాహన/కృత్యం/మాదిరి సమస్య:

- మీ ఊరు నుండి మీ మండల కేంద్రం ఎంత దూరం ఉంటుంది?
- మీ ఊరు నుండి హైదరాబాద్ ఎంత దూరం ఉంటుంది?
- ఏవైనా రెండు గ్రామాలు లేదా పట్టణాల మధ్య దూరం కొలవడానికి ఏ ప్రమాణం ఉపయోగిస్తారు ?
- ఎన్ని మీటర్లు అయితే ఒక కిలో మీటరు అగును?

**పై వాటి గురించి తెలుసుకోవడానికి పాఠ్యపుస్తకంలోని పేజీ సంఖ్య 44 లో గల షాను యొక్క బస్సు ప్రయాణం కృత్యాన్ని పరిశీలించి అవగాహన పొందండి.**




Downloaded from www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

అనగా 80వ కిలోమీటరు మైలురాయి నుండి 79వ కిలోమీటర్ల మైలురాళ్ల మధ్య ఉండే దూరం ఒక కిలోమీటరు. కిలో మీటర్ ను సంక్షిప్తంగా కి.మీ. అని రాస్తాం. ప్రతి కిలోమీటర్ మధ్య ప్రతి 200 మీటర్లకు ఒక మైలురాయి చొప్పున 200 మీ., 400 మీ., 600 మీ., 800 మీటరు దూరాలను చూపే మీటర్ రాళ్లు ఉంటాయి.

**అనగా ఒక కిలోమీటరుకు 1000 మీటర్లు**

**1 కి.మీ = 1000 మీ.**

★ **అర కిలోమీటరు(½)కు ఎన్ని మీటర్లు?**

అర కిలోమీటరు అనగా కిలోమీటరులో 2 వ వంతు.

1 కి. మీ. = 1000 మీ.

½ కి.మీ. = 1000 మీ. ÷ 2

½ కి.మీ. = 500మీ.

★ **పావు కిలో మీటరు(¼)కు ఎన్ని మీటర్లు?**

పావు కిలో మీటరు అనగా కి.మీ.లో 4 వ వంతు

1 కి.మీ. = 1000 మీ.

¼ కి.మీ. =1000 మీ. ÷ 4

¼ కి.మీ. = 250మీ.

**1. కిలోమీటర్లను మీటర్ లలోకి మార్చడం ఎలాగో తెలుసుకుందాం.**

**అ. 3 కిలోమీటర్లకు ఎన్ని మీటర్లు?**

3 కి.మీ = 3 x 1 కి.మీ.

= 3 x 1000 మీ.

3 కి.మీ = 3000 మీ.

**1 కి.మీ. = 1000 మీ.**

www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

**ఆ. 6 కి.మీ.250 మీ.లకు ఎన్ని మీటర్లు?**

6కి.మీ.250 మీ. = 6 కి.మీ.+ 250 మీ.

**1 కి.మీ. = 1000 మీ.**

= 6 x 1 కి.మీ.+ 250 మీ.

= 6 x1000 మీ. + 250 మీ.

= 6000మీ.+250 మీ

= 6250 మీ.

**2. మీటర్లను కిలోమీటర్లలోకి మార్చడం ఎలాగో తెలుసుకుందాం.**

**అ. 5000 మీటర్లకు ఎన్ని కిలోమీటర్లు?**

5000 మీ. = 5 x 1000 మీ.

**1000 మీ. = 1 కి.మీ.**

= 5 x 1 కి. మీ.

= 5 కి.మీ.

**ఆ. 2730 మీటర్లకు ఎన్ని కిలోమీటర్లు?**

2730 మీ. = 2000 మీ.+ 730 మీ.

**1000 మీ. = 1 కి.మీ.**

= 2 x 1000 మీ. + 730 మీ.

= 2 x 1 కి.మీ. + 730 మీ.

= 2 కి. మీ. + 730 మీ.

2730 మీ.= 2 కి. మీ. 730 మీ.

Downloaded from www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

**3. కింది పట్టికలో వివిధ పట్టణాల నుండి హైదరాబాదుకు మధ్య గల దూరం ఇవ్వబడింది.**

| నగరం పేరు | మధ్య దూరం |
|---|---|
| విజయవాడ | 284 కి.మీ. |
| కోదాడ | 162 కి. మీ. |
| సూర్యాపేట | 120 కి.మీ. |
| జనగాం | 92 కి.మీ. |
| వరంగల్ | 147 కి.మీ. |

**పై పట్టికను పరిశీలించి ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.**

**అ. హైదరాబాద్ నుండి ఏ పట్టణం ఎక్కువ దూరంలో ఉంది?**

హైదరాబాద్ నుండి విజయవాడ పట్టణం ఎక్కువ దూరంలో ఉంది.

**ఆ. హైదరాబాద్ నుండి ఏ పట్టణం తక్కువ దూరంలో ఉంది?**

హైదరాబాద్ నుండి జనగాం పట్టణం తక్కువ దూరంలో ఉంది.

**ఇ. హైదరాబాద్ నుండి వివిధ పట్టణాల మధ్య దూరాలను ఆరోహణ క్రమంలో రాయండి?**

92 కి.మీ.< 120 కి.మీ. < 147 కి.మీ.< 162 కి.మీ. < 284 కి.మీ.

**ఈ. హైదరాబాద్ నుండి విజయవాడకు గల దూరం కంటే హైదరాబాద్ నుండి వరంగల్ కు మధ్య గల దూరం ఎంత తక్కువ?**

హైదరాబాద్ నుండి విజయవాడకు మధ్య గల దూరం = 284 కి.మీ

హైదరాబాద్ నుండి వరంగల్ కు మధ్య గల దూరం = 147 కి.మీ

దూరాల మధ్య తేడా = 284 కి.మీ. – 147 కి.మీ.

= 137 కి.మీ.

Downloaded from www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

### III. కృత్య పత్రము:

**1. ఈ క్రింది కిలోమీటర్లను మీటర్లలోకి మార్చండి.**

అ. 7 కి.మీ.

ఆ. 6 కి.మీ100 మీ.

ఇ. 2 కి.మీ. 615 మీ.

ఈ.10 కి.మీ.

ఉ. 4 కి.మీ. 506 మీ.

ఊ.1 కి.మీ 901 మీ

ఎ. 15 కి.మీ.

ఏ. 20 కి.మీ.

ఐ. 12 కి.మీ. 325 మీ.

ఒ. 5 కి.మీ.

**2. ఈ క్రింది మీటర్లను కిలోమీటర్ల లో కి మార్చండి?**

అ. 1700 మీ.

ఆ. 5,124 మీ.

ఇ. 4000 మీ.

ఈ. 11000 మీ.

ఉ. 9006 మీ.

ఊ. 4125 మీ.

ఎ. 19000 మీ.

ఏ. 6009 మీ.

**3. కింది పట్టికలో వివిధ పట్టణాల నుండి హైదరాబాదుకు మధ్య గల దూరం ఇవ్వబడింది.**

| నగరం పేరు | మధ్య దూరం |
|---|---|
| నల్గొండ | 100 కి.మీ. |
| ఆదిలాబాదు | 305 కి. మీ. |
| కరీంనగర్ | 164 కి.మీ. |
| ఖమ్మం | 195 కి.మీ. |
| భద్రాచలం | 310 కి.మీ. |

Downloaded from www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

**పై పట్టికను పరిశీలించి ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.**

అ. హైదరాబాద్ నుండి ఏ పట్టణం ఎక్కువ దూరంలో ఉంది?

ఆ. హైదరాబాద్ నుండి ఏ పట్టణం తక్కువ దూరంలో ఉంది?

ఇ. హైదరాబాద్ నుండి వివిధ పట్టణాల మధ్య దూరాలను ఆరోహణ క్రమంలో రాయండి?

ఈ. హైదరాబాద్ నుండి ఆదిలాబాదుకు గల దూరం కంటే హైదరాబాద్ నుండి ఖమ్మం కు మధ్య గల దూరం ఎంత తక్కువ?

**సూచనలు:**

- మీ గణిత పుస్తకంలో గల పేజీ సంఖ్య 45 మరియు 48 లో గల సమస్యలను సాధించండి.
- ఇలాంటి మరికొన్ని సమస్యలను సేకరించి సాధించండి. మీ మిత్రులతో చర్చించండి.

**IV. నేను ఏమి నేర్చుకున్నాను:**

**1. నేను కిలోమీటర్ల భావనను అవగాహన చేసుకున్నాను.**

చేసుకున్నాను ☐ చేసుకోలేదు ☐

**2. నేను కిలోమీటర్లను మీటర్లలోకి మరియు మీటర్లను కిలోమీటర్ల ప్రమాణాలలోకి పరస్పర మార్పిడి చేయగలను.**

చేయగలను ☐ చేయలేను ☐

**3. నేను నిత్య జీవితంలో పొడవులను/దూరాలను లెక్కించగలను.**

చేయగలను ☐ చేయలేను ☐

---

Downloaded from www.tsupdate.in